సమావేశంలో మాట్లాడుతున్న మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా, జూలై 28 : సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించడంతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మీడియా అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు వచ్చిన ఆయనను గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్, టీయూడబ్ల్యూజే(ఐజేయూ) ఆధ్వర్యంలో సన్మానించారు. జర్నలిస్టు నాయకులు సమస్యలను మీడియా చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా మూడు దశాబ్దాలుగా వరంగల్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. అనంతం ఆయన మాట్లాడుతూ.. ఇళ్ల స్థలాలు, జర్నలిస్టులకు అక్రిడేషన్స్‌తో పాటు హెల్త్‌కార్డులు అందజేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామన్నారు. చాలాచోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, పరిష్కారానికి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానన్నారు. ఇళ్ల స్థలాల విషయమై త్వరలోనే స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య పాల్గొన్నారు.

రామప్ప కాలువ గండ్లకు మరమ్మతు

కాలువ కట్టను మరమ్మతు చేస్తున్న కూలీలు

వెంకటాపూర్, జూలై 28 : మండలంలోని రామప్ప చెరువు ఒగరు కాలువకు గండ్లు పడగా శనివారం రామప్ప కాలువలకు గండ్లు శీర్షికతో 'నమస్తే తెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు నీటి పారుదల శాఖ డీఈ రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం గండ్లను పూడ్చివేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రామప్ప చెరువు కింద రామంజాపూర్ గ్రామ పరిధిలోని గుంటూరుపల్లి శివారులో గండ్లు పడ్డాయి. దీంతో వాటిని పూడ్చాలని రైతులు వేడుకోగా అధికారులు ఆదివారం గండ్లు పడిన ప్రదేశానికి పరిశీలించారు. జేసీబీలు వెళ్లలేని పరిస్థితి ఉండడంతో డీఈ రవీందర్ స్థానిక రైతులు, కూలీలతో గండ్లలో రాళ్లు, మట్టి, ఇసుక బస్తాలను నింపి, గండ్లు పూడ్చి వేయించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

'వరల్డ్ హెరిటేజ్ వలంటీర్'కు దరఖాస్తులు

వెంకటాపూర్, జూలై 28: ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని రామప్ప దేవాలయ ప్రాంగణంలో కాకతీయ హెరిటేజ్ ఆధ్వర్యంలో అక్టోబర్‌లో నిర్వహించనున్న వరల్డ్ హెరిటేజ్ వలంటీర్ క్యాంపెయిన్‌కు యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేంద్ర పురావస్తుశాఖ, తెలంగాణ టూరిజం, ఇంటాక్, ఐకోమస్ ఇండియా సహకారంతో వలంటీర్ క్యాంపెయిన్‌నను 'వర్కింగ్ ఆన్ ద ప్యూచర్' అనే థీమ్‌తో నిర్వహించనున్నారు. చరిత్ర, కళలు, అర్కియాలజీ, అర్కిటెక్చర్, సివిల్ ఇంజినీరింగ్, జియాలజీ బ్యాక్‌గ్రౌండ్‌తో డిగ్రీ పూర్తి చేసిన 18 నుంచి 35 ఏండ్లలోపు వారు అర్హులు. www. kakatiyaheritagetrust.orgలో కానీ, https://whc.unesco. org/en/volunteers 2024 యునెస్కో వెబ్‌సైట్‌లో కానీ దరఖాస్తు చేసుకోవాలి. చివరి తేదీ ఆగస్టు 15 కాగా, ఆగస్టు 20న 40 మందిని ఎంపిక చేస్తారు. వీరిలో విదేశీయులు 10, స్వదేశం నుంచి 30 మందిని ఎంపిక చేస్తారు. వివరాలకు పాండురంగారావు నంబర్ 9989537268, ట్రస్టు సభ్యుడు శ్రీధర్‌రావు నంబర్ 9441280606ను సంప్రదించవచ్చు.

రామప్పను సందర్శించిన పాన్ ఇండియా గైడ్స్

వెంకటాపూర్, జూలై 28 : పాలంపేట గ్రామంలోని రామ ప్ప దేవాలయాన్ని పాన్ ఇండి యా టూర్ గైడ్స్ జయచంద్రన్, జయరాజ్, అజయ్ కు మార్, అరుణ్ కుమార్, అలెక్స్, జోజన్, జిషోయి, సుకంద, నల్గొండ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ దంపతులు సందర్శించారు. వారికి అర్చకులు హరిశ్శర్మ, ఉమాశంకర్ స్వాగతం పలికారు. అనంతరం పర్యాటకు రామప్ప చెరువును సందర్శించారు. వారి వెంట ఇండియా టూరిజం గైడ్ నాగసుబ్రమణ్యం, టూరిజం సిబ్బంది ఉన్నారు. కాగా, ఆదివారం కావడంతో రామప్ప పర్యాటకులు, విద్యార్థులతో సందడిగా మారింది. వర్షం వల్ల బోటింగ్ బంద్ కావడంతో పర్యాటకులు నిరాశతో వెనుదిరిగారు.

కుక్కల దాడిలో గాయపడిన వృద్ధురాలు మృతి

టేకుమట్ల, జూలై 28 : మండలంలోని రామకృష్ణాపూర్(వి) గ్రామానికి చెందిన ఆకునూరి చంద్రమ్మ(80) 15 రోజుల క్రితం కుక్కల దాడిలో గాయపడి ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మృతి చెందింది. బాధిత కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. ఇంట్లో పడుకున్న వృద్ధురాలిని కుక్క లు తల భాగం పీక్కుతినడంతో గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. అప్పటి నుండి చికిత్స పొం దుతున్న చంద్రమ్మ శనివారం రాత్రి మృతి చెందింది. ఇప్పటికైనా కుక్కల బెడద నుంచి తమను అధికారులు కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అప్పలబాధతో కౌలు రైతు ఆత్మహత్య

రామిరెడ్డి (ఫైల్)

బూర్గంపాడు, జూలై 28: అప్పుల బాధ తాళలేక, వాటిని తీర్చే మార్గం కనిపించక ఓ యువ కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఆదివారం భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర గ్రామంలో చోటుచేసుకుంది. బంజర గ్రామానికి చెందిన నలుగూరి రామిరెడ్డి (35) రెండేండ్ల క్రితం రూ.12 లక్షలతో గ్రామంలో ఎకరం పొలాన్ని కొనుగోలు చేశాడు. అందుకు కొంత అప్పు తెచ్చాడు. దానికితోడు ఆ పొలం పక్కనే మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకున్నాడు. ఆ మొత్తం పొలంలో వరి పంటను సాగుచేస్తున్నాడు. పొలం కొనుగోలు చేసినందుకు అయిన అప్పుతోపాటు కౌలుకు తీసుకున్న పొలంలో పంటను సాగు చేసేందుకు కూడా మరికొంత అప్పు చేశాడు. ఆర్థిక సమస్యల కారణంగా కుటుంబంలో తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో అప్పుల బాధలు ఎక్కువై మనస్తాపానికి గురయ్యాడు. ఆదివారం తన భార్య వరలక్ష్మి వరి నాట్లు వేసేందుకు వెళ్లిన తర్వాత ఇంట్లోనే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి వెళ్లి వివరాలు సేకరించారు. అప్పుల బాధతోనే ఆత్మహత్య చేసుకున్నట్టు కుటుంబీకులు తెలిపారు.

నజీర్ ఇంటికి కరెంట్ కనెక్షన్ పునరుద్ధరణ

'నమస్తే తెలంగాణ' కథనానికి ట్రాన్స్‌కో అధికారుల స్పందన

సూర్యాపేట, జూలై 28 (నమస్తే తెలంగాణ): సూర్యాపేట పట్టణంలోని నిర్మలా దవాఖాన వద్ద నివాసముంటున్న దివ్యాంగుడు నజీర్ ఇంటికి విద్యుత్తు అధికారులు కనెక్షన్‌ను పునరుద్ధరించారు. నజీర్ ఇంటికి అధిక కరెంట్ బిల్లు రావడంతో ఆయన మొత్తం కట్టలేదు. దాంతో సిబ్బంది కనెక్షన్‌ను తొలగించారు. ఈ ఘటనపై ఆదివారం 'నమస్తే తెలంగాణ'లో 'గృహజ్యోతికి గ్రహణం' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఇందుకు ట్రాన్స్‌కో అధికారులు స్పందించారు. ఉదయం నజీర్ ఇంటికి వచ్చి వివరాలు తెలుసుకొని వెంటనే కరెంట్ కనెక్షన్ ఇచ్చారు. 24 గంటల్లోపే తన సమస్య పరిష్కారమవడంతో నజీర్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను వెలుగులోకి తెచ్చిన నమస్తే తెలంగాణ పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయమై ఆదివారం సూర్యాపేటలోని ఎస్ఈ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ట్రాన్స్‌కో ఎస్ఈ పాల్‌రాజ్ మాట్లాడుతూ.. 200 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగిస్తేనే బిల్లు వస్తుందని, లేకుంటే జీరో బిల్లు వస్తుందని తెలిపారు. బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. నజీర్ 2023 డిసెంబర్ నుంచి బిల్లులు చెల్లించడం లేదని, దాంతో ఆయన బిల్లు ఎక్కువగా ఉందని, కొంత కొంత చెల్లిస్తున్నాడని తెలిపారు.

సంగ్రహాలయంలో అపురూప జైన శిల్పాలు

కొలనుపాక జైన దేవాలయ ప్రాంగణంలో కల్యాణి చాళుక్యుల నాటి జైనశిల్పాలు

హైదరాబాద్, జూలై 28(నమస్తే తెలంగాణ) : కొలనుపాకలోని ప్రసిద్ధ జైన దేవాలయ ప్రాంగణంలో ఉన్న జైనశిల్ప సంగ్రహాలయంలో వందలోపు శిల్పాలు, శాసనాలు ఉన్నాయని, ఇవి ఎంతో అపురూపమైనవని కొత్త తెలంగాణ చరిత్ర బృందం తెలిపింది. వీటిలో జైనముఖి స్తంభాలు, జైన స్తూప ప్రతిమ, యక్షిణులు, గురువులు, తీర్థంకరులు, బాహుబలి విగ్రహాలు ముఖ్యమైనవని పేర్కొన్నది. సంగ్రహాలయం బయట కనిపించిన ఓ రాతిస్తంభంపై జైన మహావీరుడు, వ్యాస పీఠానికి ఎదురుగా వ్యాఖ్యాన ముద్రలో కూర్చున్న జైన గురువు ప్రతిమలు ఉన్నాయని, శాసనాల్లోని లిపిని బట్టి ఇవి కల్యాణి చాళుక్యుల కాలం (10,11వ శతాబ్దాలు) నాటివని తెలుస్తున్నదని బృందం సభ్యులు వెల్లడించారు. ఇలాంటి శిల్పాలు హన్మకొండ పద్మాక్షిగుట్టతోపాటు రాయచూరులో ఉన్నాయని, అప్పట్లో విద్య, వైద్యం అందరికీ ఉచితంగా అందించినట్టు శాసనాలు, జైన సాహిత్యం ద్వారా తెలుస్తున్నదని, శాసనాల ద్వారా లభించిన ఆధారంగా కొలనుపాక కూడా జైన విద్యా కేంద్రం అయ్యుండొచ్చని వారు అభిప్రాయపడ్డారు.

ప్రజా సేవలో పోలీసులు

- మహబూబాబాద్‌ను 'మత్తు' రహిత జిల్లాగా మార్చాలి
- ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్
- అంధుడు నాగన్నకు దాతల సహకారంతో ఇల్లు కట్టించి ఇచ్చిన ఎస్సై సతీశ్‌కు అభినందన

అంధుడు నాగన్న ఇంటిని ప్రారంభిస్తున్న ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

నర్సింహులపేట, జూలై 28: ఆపదలో ఉన్న ప్రజలకు సేవ చేయడంలో పోలీసులు ఎల్లప్పుడూ ముందుంటారని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. మండలంలోని పెద్దనాగారానికి చెందిన అంధుడు మందుల నాగన్న పేద కుటుంబం కావడంతో పూట గడువక పాటలు పాడు తూ జీవన సాగిస్తున్నాడు. ఇల్లు లేకపోవడంతో పూరి గుడిలో ఉంటున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్సై గంధ్రాతి సతీశ్ దాతల సహకారంతో సుమారు రూ. 2 లక్షలతో ఇల్లు నిర్మించి ఇచ్చాడు. ఆదివారం ఆ ఇంటిని ఎస్పీ ప్రారంభించి ఆవరణలో మొక్కనాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.. పేద కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వడం సంతోషకరమన్నారు. ఓ వైపు పోలీస్ విధులు నిర్వర్తిస్తూ మరో వైపు సమాజ సేవా కార్యక్రమాలు చేయడంపై ఎస్సైని అభినందించారు. ఎస్సై సతీశ్‌కు రివార్డుతోపాటు మంచి పోస్టు ఇస్తామని పేర్కొన్నారు. జిల్లా నుంచి అధికంగా గంజాయి రవాణా జరుగుతున్నదని, నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చాలని, గుడుంబా నివారణకు యువత సహకరించాలని, గుడుంబా, బెల్లం అమ్మితే రూ.2లక్షల వ్యక్తిగత పూచికత్తు, బైండోవర్‌తో పాటు అవరమైతే పీడీ యాక్టు సమోదు చేస్తామన్నారు. యువతకు పోలీస్ శిక్షణతోపాటు క్రీడోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా ఇంటి నిర్మాణానికి సహకరించిన దాతలు, ఎస్సై, సిబ్బందిని ఎస్పీ సన్మానించారు. వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. డీఎస్పీ సురేశ్, సీఐ సంజీవ్, ఎస్సై రాజు, పోలీస్ సిబ్బంది కృష్ణ, రమేశ్, యాకన్న ఉన్నారు.

ఆగస్టు 2న బ్రహ్మాండమైన విడుదల

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | ఎఎఎ - అమీర్‌పేట్
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - ఐడిఏఎల్ | లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | మీరజ్ సినిమాస్ - చందానగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | అపర్ణ సినీమాస్ - నల్లగండ్ల | సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | ఎంక్యూబ్ - అత్తాపూర్
PVR గలేరియా - పంజాగుట్ట | లక్ష్మీనరసింహ - మియాపూర్ | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR పీవిఆర్ - ఎర్రమంజిల్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | జెపి ఎ/సి - చందానగర్
PVR మూసారంబాగ్ | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | షా కాంప్లెక్స్ - చింతల్
PVR ప్రెస్టిజ్ ప్లెమ్ - గచ్చిబౌలి | ఎం.పి.మాల్ - కాచిగూడ | సినీమార్ట్ - ఆర్.సి.పురం
PVR ఐకాన్ - హైటెక్ సిటీ | సత్యనెక్లెస్ మాల్ - కవాడిగూడ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | అశోక ఎ/సి - వై.జంక్షన్ | సినీ స్క్వేర్ - ఉప్పల్
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ | ఎఎంఆర్ - మౌలాలి | టివోలి ఎ/సి - సికింద్రాబాద్
లులు మాల్ - కూకట్‌పల్లి | ప్లాటినమ్ - అమీర్‌పేట్ | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
CCPL - మల్కాజ్‌గిరి | స్కైమాల్ - సనత్‌నగర్ | జిపిఆర్ - కూకట్‌పల్లి
డి.ఎస్.ఎల్ - ఉప్పల్ | ప్లాటినమ్ - గచ్చిబౌలి | మరియు మీ అభిమాన థియేటర్లో
మంత్రామాల్ - అత్తాపూర్ | ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి
సుధ ఎ/సి - శాలిబండ

BLOCKBUSTER నేడే చూడండి

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
ముకుంద ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
తారకరామ - కాచిగూడ 11.15,6.00PM
ఇంద్రనాగేంద్ర - కర్నూల్‌ఘాట్ 2.30,9.30PM
SVC లక్ష్మి - కర్నూల్‌ఘాట్ 11.30,6.30PM
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
AMB ఎఎంబి- గచ్చిబౌలి 10.05,1.15,4.40,7.10,7.30, 10.10,10.35, తమిళ్: 10.20,4.20
ఎఎఎ - అమీర్‌పేట్ 10.35 1.40,4.35,7.35,10.30 తమిళ్: 4.25
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
సినిప్లానెట్ ఎ/సి - కొంపల్లి 10.35,1.30,4.30,7.35,10.35
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.40
ఏషియన్‌రాధిక - కాప్రా 10.40,1.35,7.40,10.45 తమిళ్: 4.40PM
జెపి ఎ/సి - చందానగర్ 10.35,1.30,4.30,7.35,10.35
షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.30,6.15,9.30
సినిమార్ట్ - ఆర్.సి.పురం 10.45,1.40,4.45,7.40,10.40
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.35,1.30,4.30,7.35,10.35
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.45,5.15,10.45PM తమిళ్: 2.30,8.00PM
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.30,1.40,4.50,8.00,11.00
PVR సెంట్రల్ - పంజాగుట్ట 10.30 1.40,8.00 తమిళ్: 4.50,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,1.20,4.30,7.40,10.50
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.00 తమిళ్: 10.00,7.35PM
PVR గలేరియా - పంజాగుట్ట 10.00,1.10,4.20,7.30,10.40
పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 2.15,9.15PM
మెగా ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
వైజయంతి ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
మూవీ ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00
శ్రీరాములు ఎ/సి - మసాపేట్ 11.30,2.30,6.30,9.30
సాయిపూజా ఎ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ ఎ/సి - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00
VLS శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.00,9.15
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70 - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
పద్మావతి 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలెక్షన్ ఎ/సి - ఖైరతాబాద్ 11.30,2.45,6.15,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
తాక్కూలి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
శివరంజని ఎ/సి - ఇబ్రాహీంపట్నం 11.00,2.00,6.00,9.00
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
సప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,2.00,6.00,9.00
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
శివశక్తి 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
శ్రీకృష్ణ ఎ/సి - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.30,2.30,6.00,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
వెంకటసాయి ఎ/సి - కీసర 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర ఎ/సి - గుండ్లపోచంపల్లి 11.00,2.00,6.00,9.00
GLOBAL GLOBAL CINEMAS LLP

SUPER HIT... నేడే చూడండి
MULTIPLEX RATE 150/- SINGLE SCREEN RATE 110/- 80/- 50/-

సప్తగిరి 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 2.20,9.15
అంజలి - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15
తాక్కూలి ఎ/సి - ఇసిఐఎల్ 11.30,2.30,6.30,9.30
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.50,9.45
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.05,7.20
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.05,10.20
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.40,7.00
PVR నెక్స్ట్ మాల్ - కూకట్‌పల్లి 2.05,8.00
PVR గలేరియా - పంజాగుట్ట 1.40,10.50
PVR పీవిఆర్- ఎర్రమంజిల్ 1.20,7.20
PVR మూసారంబాగ్ 1.10,7.10
PVR ప్రెస్టిజ్ ప్లెమ్ - గచ్చిబౌలి 1.10,10.30
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 4.05,10.25
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి 1.10,7.30
PVR ఎస్2 - మల్లాపూర్ 1.00,7.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.55,7.20
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.35,7.30,10.40
INOX ఎం.పి.మాల్- కాచిగూడ 1.00,7.10
INOX సత్యనెక్లెస్ - కవాడిగూడ 10.35,7.40,10.50
INOX అశోక - వై.జంక్షన్ 10.50,6.20,10.40
AMR ఎఎంఆర్ - మౌలాలి 1.15,4.15
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్.30,8.00
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 5.00,10.55
MOVIETIME స్కైమాల్ - సనత్‌నగర్ 3.15,9.45
లులు మాల్- కూకట్‌పల్లి 1.25,7.40
CCPL- మల్కాజ్‌గిరి 1.40,10.45
డి.ఎస్.ఎల్-ఉప్పల్ 2.10,10.35
మంత్రామాల్ - అత్తాపూర్1.45,11.00
సుధ ఎ/సి - శాలిబండ 11.00,2.15,6.00,9.15
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 1.50
మీరజ్ - ఐడిఏఎల్ 1.10,7.30
మీరజ్ - చందానగర్ 1.00,7.30
రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి 4.10,10.50
లక్ష్మీనరసింహ- మియాపూర్ 4.10,10.50
సినీ స్క్వేర్ -ఉప్పల్ 4.35,10.50
టివోలి - సికింద్రాబాద్ 1.50,4.40
విజయలక్ష్మి- ఎల్‌బినగర్ 1.50,4.25
ఎఎఎ - అమీర్‌పేట్ 1.35,7.20
ఎఎంబి -గచ్చిబౌలి 1.30,7.25
సినీప్లానెట్ - కొంపల్లి 5.00,10.35
ఎంక్యూబ్- అత్తాపూర్ 10.35,7.45
సినీమార్ట్- ఆర్.సి.పురం 4.40,10.35
రాధిక- కాప్రా 10.45,1.40
అపర్ణ సినీమాస్-నల్లగండ్ల 2.10,5.10
ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.00,12.30,8.10
జెపి - చందానగర్ 1.40,7.40
ఎం.జె.ఆర్ - నారపల్లి 1.35,7.45
జిపిఆర్-కూకట్‌పల్లి 1.45,4.45
పీవిఆర్ యస్2 - వరంగల్
ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ
సిఎన్ గెలాక్సీ ఎ/సి - ఖమ్మం
పరమేశ్వరి - కొత్తగూడెం
వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్
ఆర్ఆర్ శ్రీనివాస - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
ఏకెఎం ఎ/సి - హుస్నాబాద్
ఏషియన్ శ్రీనివాస - మహబూబ్‌నగర్
SVC సినిమాస్ ఎ/సి - గద్వాల్
పరమేశ్వర ఎ/సి - షాద్‌నగర్
వెంకటరమణ ఎ/సి - జడ్చర్ల
శ్రీనివాస 70 ఎ/సి - కడ్తాల్
పీవిఎస్ ఎ/సి - నల్గొండ
వెంకటేశ్వర ఎ/సి - కోదాడ
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
విట్రోస్ ఎ/సి - మిర్యాలగూడ
తిరుమల ఎ/సి - గజ్వేల్
అంజిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్
వసుంధర ఎ/సి - భువనగిరి
పీవిఆర్ వేణు - నిజామాబాద్
శాంతి 70 ఎ/సి - మర్రిపెడ
గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
పీవిఆర్ జీవన్ రెడ్డి - ఆర్మూర్
వెంకటేశ్వర - బాన్సువాడ
వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల
సటరాజ్ ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి ఎ/సి - సదాశివపేట్
వెంకటేశ్వర ఎ/సి - తూప్రాన్
వెంకటేశ్వర ఎ/సి - చెవేళ్ల
మిరాజ్ ఎ/సి - రాయచూర్
పూర్ణిమ ఎ/సి - రాయచూర్
శివే 70 ఎ/సి - గంగావతి
శరణబసవేశ్వర - సిందనూర్
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

MUKTA RAMAKRISHNA ABIDS | PRASADS LARGE SCREEN NTR GARDENS | MOVIEMAX AMR MALL SECUNDERABAD
AMB CINEMAS GACHHIBOWLI | AAA CINEMAS AMEERPET | PLATINUM MOVIE TIME GACHIBOWLI
PVR - INOX CINEMAS :- INORBIT MALL CYBERABAD | SUJANA FORUM PRESTIGE MALL, KPBH | ICON HYDERABAD NEXT GALLERIA, MADHAPUR | PLAY HOUSE HYDERABAD NEXT GALLERIA, PANJAGUTTA | NEXT GALLERIA ERRAMANZIL | MUSARAMBAGH | CENTRAL MALL, PANJAGUTTA | RK MALL, BANJARA HILLS | ATRIUM MALL, GACHIBOWLI | PRESTON MALL, GACHIBOWLI | PRISM MALL | S2 CINEMAS MALLAPUR | GVK ONE MALL, BANJARA HILLS | MAHESHWARI PARMESHWARI MALL | GSM MALL, MIYAPUR | SATTA NECKLACE MALL, KAVADIGUDA | ASHOKA, KUKATPALLY
MIRAJ CINEMAS :- SHALINI SIVANI, DSKN | BALANAGAR | CHANDA NAGAR | MIYAPUR | MALJKAGIRI
CINEPOLIS :- LULU MALL, KUKATPALLY | MANTRA MALL, ATTAPUR | CCPL, MALKAJGIRI | SUDHA, SHALIBANDA | DSL, UPPAL
ASIAN CINEMAS :- CINESQUARE MULTIPLEX - UPPAL | SHIVA GANGA | CINE PLANET - KOMPALI | RADHIKA - KAPRA | M CUBE MALL MULTIPLEX - ATTAPUR | SHA - CHINTAL HMT | MUKTA A2 MJR CINEMAS | A2